## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.15-05-2018.**

## నకిలీ డాక్యుమెంట్లతో కోట్ల విలువైన స్థలాన్ని సొంతం చేసుకునేందుకు ప్రయత్నించిన సూత్రదారులకు సహకరించిన ఇద్దరు సబ్ రిజిస్ట్రార్ సిబ్బంది అరెస్ట్

నకిలీ దస్తావేజులు సృష్టించి వాటి ద్వారా సుమారు కోట్ల విలువైన 366 గజాల స్థలాన్ని కాజేసేందుకు సహకరించిన గన్నవరం రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారి మరియు సిబ్బందిన ది.15.05.2018న పటమట పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి విలువైన పత్రాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

<u>అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :</u>

1) విజయవాడ, గన్నవరం సబ్‌రిజిస్ట్రార్‌గా పని చేయుచున్న బోదిరెడ్డి సాయి కృష్ణా రెడ్డి
2) విజయవాడ, గన్నవరం సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు నందు సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కొణికినేని శ్రీనివాసరావు

ముంబాయి కాపురస్తులైన చలసాని నాగేశ్వరరావు గారి భార్య శ్రీలక్ష్మి గారికి పటమట పోలీస్‌స్టేషన్ పరిధి గురునానక్ కాలనీ, డాన్‌బాస్కో స్కూల్ సమీపంలో 366 గజాల ఖాళీ స్థలం ఉంది. సంబంధిత స్థలాన్ని పర్యవేక్షించేందుకు తన సమీప బంధువైన మొవ్వ శివనాగేశ్వరావును నియమించడం జరిగింది. ఇదిలా ఉండగా ఇటీవల సదరు స్థలం వేరే వ్యక్తులకు చెందిందని ఒక బ్యానర్‌ను ఏర్పాటు చేయగా, సదరు విషయంపై పటమట పోలీస్‌స్టేషన్‌లో మొవ్వ శివనాగేశ్వరరావు ఫిర్యాదు చేయడం జరిగింది.

ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసిన అధికారులు సంబంధిత స్థలానికి నకిలీ డాక్యుమెంట్లును సృష్టించి దాని ద్వారా సదరు స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించిన 5 నిందితులను ది.14.05.2018వ తేదిన అరెస్ట్ చేయడం జరిగింది.

తదుపరి విచారణలో సదరు స్థలానికి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి దాని ద్వారా జి.పి.ఏ చేసి స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించి ఒక నకిలీ డాక్యుమెంటుపై జి.పి.ఏ చేయించి భూకబ్జాకు సహకరించిన గన్నవరం సబ్‌రిజిస్ట్రార్ సాయి కృష్ణా రెడ్డి మరియు అదే ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేయుచున్న శ్రీనివాసరావు గారిని ది.15.05.2018వ తేదిన అరెస్టు చేసి, సబ్‌రిజిస్ట్రార్ ఇంటిని తనికీ చేయగా రూ.6 లక్షల 80 వేల నగదును, 428 గ్రాముల బంగారు వస్తువులు మరియు కొన్ని ముఖ్యమైన డాక్యుమెంట్లను స్వాధీన పరచుకోవడమైనది.

--xx--